Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.com

## రాయలసీమ జిల్లాలు

సోమవారం | 17 జూన్ 2024 | పేజీలు 8

# ఫీజులలో బాదుడే బాదుడు...



**-కార్పొరేట్ పాఠశాలలపై నిఘా ఎక్కడ...? -నిబంధనలు కొత్తవి కాదుగా!?**

**-ప్రభుత్వం కొత్తగా రావచ్చు కాని అధికారులు పాతవారేగా.....**

**పులివెందుల అర్బన్ సూర్య వాస్తవం:** రాష్ట్రంలోనే ప్రైవేటు పాఠశాలల దందా అధిక ఫీజుల వసూలు కు పాల్పడుతు తల్లిదండ్రుల జోబులకు కన్నం వేసే పనిలో నిమగ్నమైన కార్పొరేట్ పాఠశాలలపై నిఘా కరువు? పుస్తకాలు మా వద్ద కొనాలి. యూనిఫామ్ మా వద్ద కొనాలి అంటూ తల్లిదండ్రులపై పెనుభారాన్ని మోపుతున్న టువంటి ప్రైవేట్ పాఠశాలలు బయటకు చెప్పుకోలేక లోలోపలే కుమిలిపోతున్న తల్లిదండ్రులు. నూతన ప్రభుత్వం ప్రైవేటు విధ్యా సంస్థలపై కోరడా ఝులిపించాలంటు అరణ్యరోదనకు ఫలితం ఉండేనా!? విద్యాశాఖ మౌనంవెనుక దాగిఉన్న ఆగాందం దేనికి సంకేతాలో సంబందిత జిల్లా అధికారులు, రాష్ట్ర అధికారులకే తెలియాలి.

# అయ్యో..... వాలంటీర్లు

**- ఇప్పుడు వారి పరిస్థితి ఏంటి...? - మళ్లీ విధుల్లోకి తీసుకుంటారా....!?**

**- ప్రభుత్వం ఆదుకోకపోతే మా కుటుంబం పరిస్థితి ఏమిటి..... వాలంటీర్లు**

**- ఎమ్మెల్యే దగ్గుపాటి నీ కలిసిన వాలంటీర్లు**



అనంతపురం క్రైం (సూర్య వాస్తవం) : ఎన్నికలలో తెలుగు దేశం, జనసేన ,బిజెపి కూటమి అఖండ మెజార్టీతో విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే గత ప్రభుత్వ హయాంలో నియమి తులైనటు వంటి గ్రామ వార్డు వాలంటీర్ల పరిస్థితి ఏంటి. గతంలో వాలంటీర్లు వైకాపాకు మద్దతుగా ఉన్నారని కూటమి ఎన్నోసార్లు విమర్శలు చేసిన నేపథ్యంలో ప్రస్తుతం ఈ ప్రభుత్వం లో వారి స్థానం ఏంటి అనే పలు అంశాలపై ఆసక్తి నెలకొంది. ఇదే విషయం పై అనంతపురంలోని వాలంటీర్లు అనంతపురం అర్బన్ నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ను నగరంలోని వాలంటీర్లు ఆదివారం వెళ్లి కలిశారు. తమను తిరిగివిధుల్లోకి తీసుకోవాలని మిగతా 2లో

## అంతా అయిపోలేదు..

# ఇప్పుడే మొదలైంది..

**-కొత్త ప్లాన్‌తో వైఎస్ జగన్**

**-మళ్ళీ ప్రజల్లోకి వెళ్లేందుకు సన్నద్ధం**



**కడప సూర్య వాస్తవం బ్యూరో:** ఇల్లు అలకగానే పండుగ కాదు అన్న మంత్రి పవన్ కళ్యాణ్ మాటలు.. వైసీపీకి జోష్ తెస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏపీ ప్రజలకు పండుగను చూపించలేదు అని భావిస్తున్న ప్రతిపక్షం.. మళ్లీ తన ప్రస్థానాన్ని ప్రారంభించేందుకు రెడీ అవుతోంది. అందుకు వైఎస్ జగన్ పెద్ద ప్లానే రెడీ చేసుకుంటున్నారు.

**పోగొట్టుకున్న చోటే.. తిరిగి పైకి లేచేలా ప్లాన్:** రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం. ఏపార్టీ పూర్తి విజయాలతో ఉండదు. ఐతే.. అపజయాలు వచ్చినప్పుడు తప్పులు సరిదిద్దుకొని.. తిరిగి ప్రజాభి మానం పొందే పార్టీలను ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారు. ఇండియాలో తమిళనాడు మొదలు.. కాశ్మీర్ వరకూ ఇదేచరిత్ర ఉంది. ఒక్క ఓటుతో ప్రస్థానాన్ని ప్రారంభించి, భారీ విజయాలు దక్కించుకున్న పార్టీలూ ఉన్నాయి. ఎక్కడిదాకో ఎందుకు.. జనసేనే బెస్ట్ ఎగ్జాంపుల్. ఆ పార్టీ ఓటమిని తట్టుకొని, ప్రజల అభిమానాన్ని పొంది, ఇప్పుడు 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించి.. దేశంలోనే కొత్త చరిత్ర మిగతా 4లో

# కూటమి ప్రభుత్వానికి ముందున్న అనేక సవాళ్లు..

**కడప సూర్య వాస్తవం బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. పదేళ్లు గడిచినా రాజధాని లేని రాష్ట్రం. సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే చేయాల్సిన దుస్థితి. ఉపాధి చూపిస్తే తామే డబ్బులు సంపాదించుకుంటామని ఎదురుచూసే నిరుద్యోగులు, పనుల కోసం తపిస్తున్న కార్మికులు, ఇలా కోటి ఆశలతో ఏపీ ప్రజలు కూటమి ప్రభుత్వం వైపు చూస్తున్నారు. ప్రభుత్వ పాలన అంటే కేవలం సంక్షేమ పథకాలు అమలు చేస్తే సరిపోదని, తమ స్థానిక అవసరాలు తీర్చడంతోపాటు ఉపాధి కల్పనపై కూడా దృష్టి పెట్టాలని తీర్పు చెప్పిన ఏపీ ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెద్ద బాధ్యతనే పెట్టారని చెప్పక తప్పదు. ఏపీ ప్రజలకు రాజధాని విషయంలో స్పష్టత లేకుండానే పదేళ్లు గడిచిపోయాయి. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో చంద్రబాబు తలపెట్టిన అమరావతి నిర్మాణంపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుతం రూ. 24 వేల కోట్ల రెవెన్యూలోటు, రూ. 55,817 కోట్ల ద్రవ్యలోటు ఉన్న పరిస్థితుల్లో రాజ ధానికి నిధులు సమకూర్చడం కూటమి ప్రభుత్వం ముందున్న పెద్ద సవాల్ గా చెప్పవచ్చు. అయితే, కేంద్రంలో సీఎం చంద్రబాబుకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా రాష్ట్రానికి నిధుల కొరత ఉండబోదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అమరావతిలో రోడ్లు, నీటి సరఫరా, విద్యుత్, డ్రెయినేజీ వ్యవస్థలు, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ సదుపాయాలు వంటి వాటి నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంది. అమరావతికి ఒక రూపం ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు పాలనాపరమైన శాశ్వత భవనాలు, ఉద్యోగుల ఇళ్ల సముదాయాలు వెనువెంటనే పూర్తి చేయడం ద్వారా రాజధాని అభివృద్ధిలో వేగం పెంచవచ్చునే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన:**ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన మరో ప్రధాన హామీ యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన. రాష్ట్రంలో గత పదేళ్లలో ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఉద్యోగ కల్పన మినహా ఐటీ, టెలికాం, ఫార్మా, సెమీకండక్టర్ రంగాల్లో ఉద్యోగాల సృష్టి ఆశించిన మిగతా 2లో

# పాపం పోలీస్...

**నల్లచెరువు, సూర్య వాస్తవం:** కనిపించే మూడు సింహాలు చట్టానికి,న్యాయానికి,ధర్మానికి ప్రతిరూపాలైతే కనిపించని ఆ నాలుగో సింహమేరా పోలీస్.. అంటూ ఓ సినిమాలో ఉన్న ఈ డైలాగ్ పోలీసు గొప్పతనాన్ని చాటుతుంది. 24 గంటలు ప్రజల సంరక్షణే ధ్యేయంగా పనిచేసే ఏకైక వ్యవస్థ పోలీస్ వ్యవస్థ. తన వాళ్లకు ఏమైనా సరే ఇతరుల సాయం తీసుకొని పనులు చేసుకుంటారు కానీ ప్రజలకు కష్టం వస్తే మాత్రం క్షణం ఆలోచించకుండా ముందుండే వారే పోలీసులు. దేశంపైకి దండెత్తి యుద్ధానికి వచ్చే శత్రువుల నుంచి దేశాన్నికాపాడేవారు సైనికులైతే, అం తర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి,ప్రజల భద్రతకు భరోసాను కల్పిస్తూ,సామాజిక ఆస్తులను సంరక్షించేవాడే పోలీస్. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమైనది. ఒంటిపై పోలీసు మిగతా 2లో





Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com
సోమవారం
17 జూన్ 2024

# కడప ఐటీఐలో ప్రవేశాలకు 19 నుంచి కౌన్సెలింగ్




**కడప సూర్య వాస్తవం బ్యూరో:** ఐటీఐ ప్రవేశాలకు 19 నుంచి 21వ తేదీ వరకు కడప ప్రభుత్వ మైనార్టీ ఐటీఐ కళాశాలల్లో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల జిల్లా కన్వీనర్, మైనార్టీ ఐటీఐ ప్రధానాచార్యులు జ్ఞాన కుమార్ తెలిపారు. 19న ఉదయం 9 గంటలకు 10 జీపీఏ నుంచి 7.4 జీపీఏ వరకు, 20న 7.3 జీపీఏ నుంచి 5.7, 21న 5.6 జీపీఏ నుంచి 3 జీపీఏ వరకు వారికి కౌన్సెలింగ్‌జరుగుతుందని ఆయన తెలిపారు.

# గెలుపోటములు సహజం.. ఎవరు అధైర్య పడొద్దు

## -వైస్సార్సీపీ కార్యకర్తలకి మనో ధైర్యాన్ని నింపిన జిల్లా మాజీ ఉపాధ్యక్షులు దాసరి శశికాంత్ రెడ్డి



**తొండూరు సూర్య వాస్తవం:** పార్టీ శ్రేణులు ఎవరు అధైర్య పడొద్దు. పార్టీ ఓడిపోయింది అని మనం గెలవలేకపోయాం అని నిరాశ వద్దు. ఏ పార్టీకైనా గెలుపోటములు సహజం ఓ వైపు రాష్ట్రంలో ఈవీఎం ల విషయం లో ఎం జరిగిందో మేధావులు చెబుతూనే ఉన్నారు జగన్ మోహన్ రెడ్డి ఈ ఐదేళు ఓపిక పట్టమని దిశ నిర్ధేశం చేసారని వైకాపా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు దాసరి శశికాంత్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు పత్రికాముఖంగా తెలియజేస్తూ ఇకనుంచి అయినా ప్రజల్లో ఉంటూ మన పార్టీ అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఇప్పటికి మన ఓట్ బ్యాంకు మనకి ఉంది ఎవరు అధైర్యపడవద్దు ప్రతి కార్యకర్తని కలుస్తానని జగనన్న హామీ ఇచ్చారు. మన వైస్సార్సీపీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని భయపడొద్దు, చట్టాలున్నాయి మన పార్టీ లీగల్ టీంలను సంప్రదించండి. ఏ ఒక్క కార్యకర్తకి ఇబ్బంది వచ్చిన పార్టీ శ్రేణులంతా ఏకమై అండగా నిలుద్దాం. పోరాడితే పోయేదేమీలేదు. మన నాయుడుకి మనమే ధైర్యం. ఎన్ని కష్టాలైనా భరిస్తాం. 2029 లో మల్లీ జగన్నను సీఎం గా చూస్తాం ఇప్పటినుంచి కిందిస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం. ఇది ప్రజలకోసం పుట్టిన పార్టీ అని మరోసారి నిరూపిద్దాం.ప్రతి సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలి. ఏ కార్యకర్తకు కష్టం వచ్చిన నేను ఉన్నాను అని జగన్ మోహన్ రెడ్డి చెప్పిన మాటను గుర్తు పెట్టుకోండి. కొన్ని వర్గాల్లో గవర్నమెంట్ ఎంప్లాయిస్, వచ్చిన అసంతృప్తిని జగన్ మోహన్ రెడ్డి వరకు పోనియ్యకుండా ద్వితీయ శ్రేణి నాయకులూ జగనన్న కోటరీ అడ్డుకున్నారు .దీని వలన పార్టీ బలహీన పడింది అని పార్టీ శ్రేణుల్లో సర్వత్ర వినపడుతున్న మాట.టీడీపీ ప్రభుత్వం రాగానే దాడులకు పాల్పడడం ద్వారా ప్రజలకు ఎం సందేశం ఇస్తున్నారు. ఈ రకమైన చర్యలకు పాలపడడం సమంజషంగాదు. గెలుపోటములకు అతీతంగా ప్రజల్లోకి వెళ్లగలిగినవాళ్ళే నిజమైన నాయకులు అని అన్నారు.

# పార్టీల కతీతంగా పనిచేశా

## - రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి

**రైల్వేకోడూరు, సూర్య వాస్తవం:** తాను రాజంపేట పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సందర్భంలో పార్టీలకతీతంగా పనిచేశానని, అదేవిధంగా ప్రభుత్వం లేకున్నా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి అధ్యక్షతన ప్రత్యేక విలేకరుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు చూపించిన అభిమానం మరువనని ముఖ్యంగా తన గెలుపునకు సహరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని మిథున్ రెడ్డి అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం లేకున్నా వైసిపి కార్యకర్తలు ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలని అదేవిధంగా కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథరెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త గుండె నిబ్బరంతో పార్టీకి సేవలు అందించాలని ఆత్మస్థైర్యంతో పార్టీకి పనిచేయాలని అన్నారు. గెలుపు ఓటములను సర్వసాధారణంగా తీసుకొని కక్ష సాధింపులు మాని, అభివృద్ధి సాధించాలని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పుల్లంపేట సీనియర్ నాయకులు ముద్దా బాబుల్ రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి , చెవ్వు శ్రీనివాస్ రెడ్డి, పర్వతం విజయ్ కుమార్ రెడ్డి, వడ్డి అన్నపూర్ణ తో పాటు సర్పంచులు దార్ల చంద్రశేఖర్ , ఆనాల చెంగల్రెడ్డి, యజ్ఞం చంద్రశేఖర్, నాయిని హరికృష్ణా రెడ్డి,ముప్పాల హేమనవర్మ ,అన్వర్ భాష, కోడూరు మస్తాన్, షఫీ వైయస్ కరిముల్లా, మజీద్, యామల రాజా, కొప్పల శంకరయ్య, దొంతి రెడ్డి రాజారెడ్డి, కృష్ణారెడ్డి వినోద్, రమణారెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# అయ్యో..... వాలంటీర్లు

(మొదటి పేజీ తరువాయి)వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ వాలంటీర్ ఉద్యోగాలు తన చేతుల్లో ఉండదని ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్ల ద్వారానే ఎన్నిక చేయబడుతుందని ఎమ్మెల్యే వారికి తెలియపరిచారన్నారు.. వాలంటీర్లు మాట్లాడుతూ ఎన్నికలలో వాలంటీర్ల సేవలను ఉపయోగించుకునేందుకు మమ్మల్ని రాజీనామాలు చేయాలని తీవ్ర ఒత్తిడి చేశారనీ రాజీనామాలు చేసి వైసిపి అభ్యర్థుల కోసం పనిచేసిన వారినే మళ్ళీ తాముఅధికారంలోకి వచ్చాక ఉద్యోగాల లోకి తీసుకుంటామని, రాజీనామాలు చేయనివారందరినీ తొలగించి ఇంటికి పంపేస్తామని వైసిపి నేతలు బెదిరించారన్నారు. వారి ఒత్తిళ్ళు భరించలేక మేము రాజీనామాలు చేశామన్నారు. వైసీపిని నమ్ముకొని ఉద్యోగాలకు రాజీనామాలు చేసి నష్టపోయామని వారు ఎమ్మెల్యే దగ్గర వాపోయారు . నామమాత్రపు జీతానికి 5 ఏళ్ళు వెట్టిచాకిరీ చేసి, వైసీపి నేతలతో నిత్యం అవమానాలు భరిస్తూ వైసిపి కోసం పనిచేస్తే చివరికి మా భవిష్యత్ ఈవిదంగా ఆగమ్యగోచరంగా మారిందనీ వారు తెలియజేశారు.కనుక తమను ఆదుకోవాలని వాలంటీర్లు విజ్ఞప్తి చేశారు. ఇది ఇలా ఉంటే...టిడిపి అధికారంలోకి వచ్చాక వాలంటీర్లకు జీతాలు పెంచి నెలకు రూ.10,000 ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. కానీ ఇంతకాలం వైసీపికి వీరవిధేయంగా పనిచేసిన వాలంటీర్లను టిడిపి నమ్మగలదా? ఓ పక్క పార్టీలో లక్షల మంది టిడిపి, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఎన్నో అడ్డుపోట్లు తట్టుకొని పార్టీలను నమ్ముకొని క్షేత్రస్థాయిలో పనిచేశారు వారిని కాకుండా అప్పటి ప్రభుత్వం వైసిపి కి విధేయులైన వాలంటీర్లను ఉద్యోగాలలో కొనసాగించాలని సీఎం అనుకున్నా టిడిపి, జనసేన, బిజెపి నేతలు అంగీకరిస్తారా? అంటే అనుమానమే మరి ఏది ఏమైనా వారి సమస్యకు పరిష్కారం తిరిగి ఉద్యోగంలో తీసుకోవడమా లేదా పక్కన పెడతారో వేచి చూడాలి. ప్రభుత్వం ఆదుకోకపోతే వాలంటీర్లు, వారి కుటుంబాల పరిస్థితి ఏమిటి?

# కూటమి ప్రభుత్వానికి ముందున్న అనేక సవాళ్లు..

(మొదటి పేజీ తరువాయి)స్థాయిలో జరగలేదన్నది వాస్తవం. ఏపీలో డిగ్రీ, ఇంజినీరింగ్ చదివిన యువత ఉద్యోగాల కోసం పక్కరాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఇప్పటికీ ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఐటీ పరిశ్రమల ఏర్పాటుకై ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఉపాధి ఉపాధి కల్పనతోపాటు యువతలో నైపుణ్యాల పెంపుదల రాష్ట్ర సమ్మిళిత అభివృద్ధిలో కీలకంగా నిలుస్తాయి. వృత్తి విద్యా కోర్సుల్లో బోధన శిక్షణ ఏకకాలంలో జరిగేలా చూడాల్సిన అవసరం ఉంది. సైబర్ సెక్యూరిటీ, ఏఐ, డేటా ఎనలిటిక్స్ వంటి బూమింగ్ రంగాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ఆహ్వానించి 'ఇండస్ట్రియల్ నీడ్స్' పై యువతకు శిక్షణ ఇప్పించాల్సిన అవసరం ఉంది. తద్వారా విద్యార్థి దశలోనే వారిలో నాలెడ్జ్ ఎక్స్చేంజ్, సామర్థ్యాలు పెంచవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత:**ఏపీ ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది. కీలకమైన ఎర్త్కమ్ రాక్ఫిల్డ్యామ్ నిర్మించాల్సి ఉంది. ఇప్పటికే కొట్టుకుపోయిన డయా ఫ్రమ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సి వుంది. ఆర్టిఆర్ పూర్తి కావాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా పారిశ్రామిక - వ్యవ సాయ రంగాల్లో గణనీయమైన వృద్ధి సాధించడంతోపాటు ప్రభుత్వానికి ప్రజలకు సంపద సృష్టి జరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. **ధరల నియంత్రణ.. ఆదాయ మార్గాల పెంపు:** రాష్ట్రంలో ధరల పెరుగుదల లేకుండా ప్రభుత్వ ఆదాయ మార్గాల ను పెంచుకోవడంపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించాల్సి ఉంది. రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో యూజర్ ఛార్జీల భారం, విద్యుత్ ఛార్జీల మోత, నీటి పన్నులు, చెత్తప న్నులు, నిర్మాణాల ఆధారంగా కాకుండా ఆస్తి మూలధన విలువ ఆధారంగా విధిస్తున్న పన్నులు ప్రజలకు తలకుమించిన భారంగా మారాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పన్నుల భారాన్ని తగ్గిస్తుందని ప్రజలు ఎదురుచూస్తున్నారు. జగనన్న కాలనీలు పూర్తి చేయడం, మూలన పడ్డ టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయడానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది.**సూపర్ సిక్స్ హామీలపై ఎదురు చూపు..** మరోవైపు ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు ఎప్పుడా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ప్రధానంగా రాష్ట్రంలోని మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం, ఏడాదికి మూడు సిలిండర్లు, అమ్మకు వందనం పథకం కింద చదువుకునే విద్యార్థులకు 15 వేలు, ప్రతి మహిళకు నెలకు రూ. 1500 లాంటి సూపర్ సిక్స్ హామీల అమలుపై ప్రజల ఆశగా ఎదురు చూస్తున్నారు.

# పాపం పోలీస్...

(మొదటి పేజీ తరువాయి)యూనిఫాం,తలపై టోపీ,ఆటోపీపై మూడు సింహాలు, చేతిలో లాఠీ.. ఈ ఆకారంతో మన కళ్లెదుటకు నడిచొచ్చే న్యాయమే పోలీస్.అంతర్గత శత్రువుల నుంచి కాపాడి ప్రజలకు భద్రత,భరోసా ఇస్తున్నారు పోలిసులు. ఉగ్రవాదులు,ముష్కరుల దాడి నుంచి దేశాన్ని రక్షించడం, అసాంఘిక శక్తుల ఆటకట్టించడం, ప్రజల మాన ప్రాణాలను కాపాడటంలో వారు చేసే సేవలు ఏనలేనివి. సమాజంలో ఒక్క రోజు పోలీసులు లేకపోతే సమాజం ఏమవుతుందో, ఎన్ని దారుణాలు జరుగుతాయో, ఎంత అల్లకల్లోలం అవుతుందో, అసాంఘిక శక్తులు ఏ విధంగా రెచ్చిపోతాయో ఊహించలేం. అటువంటి పరిస్థితుల్లో నువ్వే దిక్కని రక్షించమని దేవున్ని వేడుకుంటే ఆ దేవుడు సైతం పంపేది కూడా పోలీసోన్నే.అలాంటి అసాంఘిక శక్తుల నుండి సమాజాన్ని కాపాడే పోలీసుకు రక్షణ ఎక్కడ ఉంది...గత నాలుగు సంత్సరాల క్రితం ప్రపంచ దేశాలను గడగడలాడించిన కరోనా మహమ్మారి ప్రపంచాన్నంత ఏవిధంగా ఇబ్బందులకు గురి చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.అటువంటి సమయం లో కూడా తమ కుటుంబాలను,తమ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా ఎంతోమంది పోలీసులు విధులు నిర్వహించి తమ ప్రాణాలను సైతం వదిలివేసిన సంఘటనలు లేకపోలేదు.రాజకీయ పార్టీల నాయకుల సభలకు సమావేశాలకు బందోబస్తులకు వెళ్లి ఎంతో మంది ప్రాణాలు విడిచారు.ఒకవైపు పై అధికారుల ఒత్తిళ్లు, మరొక వైపు రాజకీయ నాయకుల ఒత్తిళ్లు తట్టుకోలేక ఎంతోమంది పోలీసులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా లేకపోలేదు.చాలీచాలని వేతనాలతో కొంత మంది ఉంటే,సమయానికి వేతనాలు అందక కుటుంబ బాధ్యతల బరువును మోస్తూ మరికొంతమంది పోలీసులు అనేక రోగాల బారిన పడి అర్ధ ఆయుష్షు విడుస్తున్నారు.మనకోసం,మన భద్రతకోసం, మన ప్రాణ ఆస్తుల భద్రత కోసం ఎంతోమంది పోలీసులు విధులు నిర్వహిస్తుంటే సమాజానికి మాత్రం పోలీస్ ఎప్పుడూ లోకువే..ఎండనక వాననక ఎంతోమంది పోలీసులు ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద డ్యూటీలు చేస్తూ వడదెబ్బ వంటి వాటితో ఎంతోమంది మృతి చెందిన సంఘటనలు సైతం కొక్కొల్లోలు. డిగ్రీలు చదివి ఉన్నతమైన ఉద్యోగం చేస్తూ సమాజంలో మంచి పేరు తెచ్చుకోనీ సమాజానికి తమ వంతు ఎంతో కొంత సేవ చేయాలనే ఉద్దేశంతో పోలీస్ ఉద్యోగాన్ని ఎంచుకున్న వాళ్ళు కొందరైతే, కుటుంబ ఆర్థిక స్థితిగతుల కారణంగా పోలీస్ ఉద్యోగాన్ని ఎంచుకున్న వాళ్లు మరికొందరు.ఏ ఉద్దేశంతో అయినా సరే పోలీస్ ఉద్యోగంలో చేరితే వారు నిజాయితీగా ఉన్న అక్రమంగా ఉన్న వారిపై సమాజానికి ఎప్పుడూ చిన్న చూపే.మహిళలు సైతం ముక్కుపచ్చలారని పసిపిల్లలను కూడా వదిలేసి మన కోసం మన భద్రత కోసం పోలీస్ ఉద్యోగం చేస్తుంటే వారికి కనీసం గౌరవం కూడా ఇవ్వకుండా తిట్టరాని తిట్లు తిడుతూ సమాజం వారిని ఎప్పుడూ చులకనగానే చూస్తోంది. రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అర్ధరాత్రి అయినా సరే ప్రమాద స్థలం వద్దకు 108 వాహనం కంటే ముందుగా చేరుకునే వాడే పోలీస్.. ఏది ఏమైనా పోలీస్ గురించి ఎంత చెప్పినా తక్కువే.నీతి నిజాయితీతో నియమ నిబంధనలతో సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అన్నలు అందరికీ సలాం..రిపోర్టర్ బావాజీ వాదలపల్లి..

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com



## ఈ ఏపీ సెట్ ఎంట్రెన్స్ లో శ్రీవిద్యా విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఏపీ ఈ ఏపీ సెట్ ఎంట్రెన్స్ ఫలితాలలో స్థానిక స్థానిక సూపర్ బజార్ రోడ్డులోని శ్రీ విద్య జూనియర్ కళాశాల విద్యార్థులు అగ్రికల్చర్ విభాగంలో ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ కె.ఓ.వి. రమణారావు తెలిపారు. ఈ ఏపీ సెట్ ఇంజనీరింగ్ విభాగంలో పి.వి. స్పందన 5608వ ర్యాంకు, కార్తీక్ శర్మ 13380వ ర్యాంక్, తేజేశ్వరరెడ్డి 15906వ ర్యాంక్, అలాగే అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో వై. హరిణి 6517, అలీమా సుహానా 9961, రిషిత వైష్ణవీ 16025 ర్యాంక్ లతో సత్తా చాటారని వివరించారు. వీరందరిని ప్రిన్సిపాల్ తో పాటు కళాశాల డైరెక్టర్లు శ్రీకాంత్ కుమార్ రెడ్డి, రామమోహన్ లు అభినందించారు

## మహిళలతో ఇబ్బందికరంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటాం

**- త్రీ టౌన్ సిఐ వెంకట రమణ**



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** మహిళలతో ఇబ్బందికరంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని పండ్లు, కూరగాయల వ్యాపారస్తులకు త్రీ టౌన్ సిఐ వెంకట రమణ సూచించారు. ఆదివారం ఆయన స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మార్కెట్ నందు కూరగాయలు, పండ్లు అమ్మే వారు కొందరు మహిళల పట్ల ఇబ్బందిగా మాట్లాడారనే సమాచారం రావడంతో పండ్లు, కూరగాయల వ్యాపారస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రజలతో గౌరవంగా మెలగాలని సూచించారు. ఎవరైనా ఇంకో సారి ప్రజలతో కానీ మహిళల తో కానీ ఇబ్బంది కరంగా ప్రవర్తిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ పోలీసులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఈద్ ముబారక్ తెలిపిని ముక్కా రూపానంద రెడ్డి, ఆరవ శ్రీధర్‌లు

**రైల్వేకోడూరు, సూర్య వాస్తవం:** నియోజకవర్గంలోని ముస్లింలకు బక్రీద్ కు శుభాకాంక్షలు అందజేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కింగ్ మేకర్ ముక్కా రూపానంద రెడ్డి, రైల్వే కోడూరు ఉమ్మడి జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవించేందుకు వీరత్వం నుంచి స్ఫూర్తి పొందేందుకు జరుపుకొని ఈ పండగను మానవాళి ప్రతి ఒక్కరు ఐక్యత ను నింపాలని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా నియోజకవర్గం ఐదు మండలాలలో ఉన్న పార్టీలకతీతంగా ముస్లింలందరూ విజయవంతంగా బక్రీదు ను జరుపుకోవాలని టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి, నూతన జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లు ఇరువురు ఆకాంక్షించారు .





## 1 నుంచి రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షలు

**కడప సూర్య వాస్తవం బ్యూరో:** వైవీయూ పరిధిలోని న్యాయ కళాశాలలో చదువుతున్న ఎల్.ఎల్.బి (3, 5 సంవత్సరాలు) విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు విశ్వవిద్యాలయంలో జులై 1వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్ ఈశ్వర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు, మూడేళ్ల ఎల్.ఎల్.బి (రెగ్యులర్) తొలి సెమిస్టర్ పరీక్షలు 1, 3, 5, 8, 10 తేదీల్లో జరుగుతాయన్నారు. అలాగే సప్లిమెంటరీ పరీక్షలు ఆయా తేదీల్లో నిర్వహిస్తున్నామని విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరవ్వాలని ఆయన పేర్కొన్నారు.




# త్యాగాల పండుగ బక్రీద్

**-నేడు ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఆచరించే బక్రీద్ పండుగ**

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ముస్లింలు ఏడాదిలో జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో బక్రీద్ కూడా ఒకటి. త్యాగాల పండుగగా పేరున్న బక్రీద్ రోజు ఉదయమే నిద్రలేచి, ప్రత్యేక ప్రార్ధనలు పూర్తి చేసుకుని జంతుబలి ఇవ్వడం ఆచారంగా వస్తోంది. ఇందుకోసం సిద్ధం చేసిన జంతువులను పెంచడంతో పాటు అన్నీ ప్రత్యేకతలే కనిపిస్తాయి. చివరికి బక్రీద్ పండుగ ప్రారంభమైన నాటి నుంచి నుంచి మూడు రోజుల్లో ఏదో ఒక రోజు జంతుబలి ఇవ్వడం ద్వారా చరిత్రలో దైవ ప్రవక్త హజరత్ ఇబ్రహీం చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది.



**బక్రీద్ :** ఇస్లాం క్యాలెండర్ ప్రకారం 12వ నెల జిల్ హజ్ 10వ తేదీన బక్రీద్ పండుగను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. దైవ ప్రకక్త హజరత్ ఇబ్రహీం అలైహిస్సలామ్ ఆయన కుమారుడు ఇస్మాయిల్ ను దైవాదేశం ప్రకారం బలిచ్చేందుకు సిద్ధం కావడం, చివరి నిమిషంలో ఆయన త్యాగనిరతికి మెచ్చి ఇస్మాయిల్ ను ఆ దైవమే కాపాడటం వంటి అంశాలు బక్రీద్ ను త్యాగాల పండుగగా మార్చేశాయి. ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలామ్ చూపిన మార్గంలో న్యాయం, ధర్మం కోసం తమ ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా విశ్వాసంతో ఆయన కుమారుడు బలిదానానికి సిద్ధమైన సందర్భం ముస్లింలకు జీవితకాలం పాటు మార్గదర్శనం చేస్తుంది.

**ఖుర్బానీ అంటే ఏంటి ? :** దేవుడిని ప్రసన్నం చేసుకునేందుకు ఇచ్చే జంతుబలిని ముస్లింలు ఖురాన్ ప్రకారం ఖుర్బానీగా పిలుస్తారు. అన్ని ప్రేమల కన్నా దైవ ప్రేమే గొప్పది కాబట్టి దాని కోసం అన్నింటినీ త్యాగం చేయాలనేది ఇస్లాం ధర్మం. అందుకే ప్రవక్త ఇబ్రహీంకు లేక లేక కలిగిన కుమారుడు ఇస్మాయిల్ ను బలి ఇవ్వమని దేవుడు ఆదేశిస్తాడు. ఇందులో భాగంగా ప్రవక్తి ఇబ్రహీం ఒకరోజు తన కుమారుడు ఇస్మాయిల్ ను బలిస్తున్నట్లు కలగంటారు. దీన్నే దైవాదేశంగా భావించి ఇబ్రహీం తన కుమారుడు ఇస్మాయిల్ కు చెబుతారు. అప్పుడు కుమారుడు కూడా స్వచ్ఛందంగా బలిదానానికి సిద్ధమవుతారు. అప్పుడు కుమారుడిని బలిచ్చేందుకు ఇబ్రహీం సిద్ధం కాగానే కుమారుడి స్థానంలో గొర్రె ప్రత్యక్షమవుతుంది. అప్పుడు దాన్ని బలిస్తారు. అప్పటి నుంచి ఇప్పటివరకూ బక్రీద్ రోజు ఖుర్బానీ పేరుతో గొర్రెల్ని బలివ్వడం ఆచారంగా వస్తోంది.

**దానం : మూడు భాగాలుగా దానం**

దానం అనేది ఇస్లాం మతంలోనే భాగంగా ఉంది. ఎంత దానమిస్తే అంత దేవుడికి ప్రీతిపాత్రులు అవుతారని ముస్లింలు నమ్ముతారు. ఇక్కడ బక్రీద్ సందర్భంగా ఇచ్చే ఖుర్బానీ (గొర్రెపోతు బలి)లోనూ మంసాన్ని మూడు సమాన భాగాలుగా విభజించి ఒక భాగం పేదలకు, మరొక భాగం బంధుమిత్రులకు, మిగిలిన మూడో భాగం కుటుంబ సభ్యులు పంచుకుంటారు. అప్పుడు ఆ దానం కూడా అందరికీ చేసిన సంతృప్తి, త్యాగానికి ఫలితం కూడా లభిస్తాయని నమ్ముతారు. అందుకే బక్రీద్ రోజు జరిగే మాంసం పంపకాలు కూడా ఎంతో ప్రత్యేకతతో కూడుకున్నవని వారు భావిస్తారు. బక్రీద్ సందర్భంగా ఇచ్చే బలిదానాల్లో కానీ, మాంసం దానంలో కానీ ఏమాత్రం మార్పు రాలేదు. చరిత్రలో ప్రవక్త హజరత్ ఇబ్రహీం త్యాగనిరతిని గుర్తు చేసుకుని ఇప్పటికీ ముస్లింలు పండుగ సందర్భంగా బలిదానాలతో పాటు ఇతర ఆచార, సంప్రదాయాలను కూడా ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా అదే స్థాయిలో పాటిస్తుంటారు. ముఖ్యంగా ప్రవక్త త్యాగనిరతిని గుర్తు చేసుకుంటూ జరుపుకునే ఈ పండుగ కాలాలు మారుతున్నా ఇప్పటికీ, ఎప్పటికీ ఎలాంటి మార్పులకూ గురికాలేదు. అందుకే త్యాగం నిరంతరమైనదని, దైవాన్ని మెప్పించేదని ముస్లింలు బలంగా నమ్ముతారు.

## విద్యాసమస్యల పరిష్కారం కొరకు ఎంపీజే ఆధ్వర్యంలో జాగృతి ఉద్యమం

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** విద్యాలయాల్లో మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు ఎంపీజే ఆధ్వర్యంలో జాగృతి ఉద్యమం నిర్వహించనున్నామని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (యంపిజే) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు సంబంధించిన సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. విద్యాలయాల్లో మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు జూన్ 15 నుండి జులై 15 వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ ఎంపీజే శాఖ ఆధ్వర్యంలో విద్య జాగృతి ఉద్యమం నిర్వహించబోతుందని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా యంపిజే క్యాడర్ రాష్ట్రంలోని విద్యాలయాల్లో, వసతి గృహాలలో మరియు విద్యకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో సందర్శించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేలా ప్రయత్నం చేస్తోందని తెలిపారు. విద్యా హక్కు చట్టం 2009 ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరిగ్గా అమలు చేయడం లేదని, గత రెండు సంవత్సరాల క్రితం హైకోర్టు చీవాట్లు పెట్టిన ప్రైవేటు విద్యసంస్థలలో పేద విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చిన డబ్బులు కట్టక పోవడంతో విద్యార్థుల తల్లితండ్రుల దగ్గర వసూలు చేసిన విద్యా సంస్థలు. పూర్తి సమగ్రంగా దీన్ని అమలు చెయ్యాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఎడ్యుకేషనల్ పాలసీని వెనక్కి తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చే 'తల్లికి వందనం' అర్హులైన పేద విద్యార్థులకు అందించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు ఆపిన మైనార్టీల స్కాలర్ షిప్స్ లను పునః ప్రారంభించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీలకు ప్రభుత్వం ఇస్తున్న రిజర్వేషన్లు అమలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముస్లింలకు ఇస్తున్న బీసీ- ఈ రిజర్వేషన్లలను కొనసాగిస్థూ..ఇతర మైనారిటీలకు కూడా వర్తింపజెయ్యాలని, అంగన్వాడీ మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్లలో అవసరమైన మౌళిక వసతులను కల్పించాలని, విద్యాభ్యాసం మధ్యలో ఆపిన విద్యార్థినీ, విద్యార్థులను స్కూల్లలో చేర్పించెందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 43వేల 355 వందల టీచర్ల పోస్టులకు గాను 16, 347 పోస్టులను భర్తీ చేయనున్న ప్రభుత్వం, మిగిలిన పోస్టులకు కూడా నోటిఫికేషన్ లో కలపాలని, విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులకు నాణ్యత కల్గిన 'స్టూడెంట్స్ కిట్స్" అందించాలని, మాస్ కాపీయింగ్ మరియు అవకతవకలు జరిగిన నీట్ పరిక్షలను కేంద్ర ప్రభుత్వం మాజీ సుప్రీం కోర్టు జడ్జి ద్వారా ఎంక్వైరి చేపట్టి త్వరగా తిరిగి పరిక్షలు నిర్వహించాలని, కేంద్ర ప్రభుత్వం నూతన విద్య పాలసీలో భాగంగా మూడు నుండి ఇంటర్మీడియట్ వరకు కలిపి చదివించే జీవో 117ని రద్దు చెయ్యాలని, నూతన ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలలను ఏర్పాటు చెయ్యాలని, నూతన మెడికల్ కాలేజిలలో నాణ్యత కలిగిన ప్రొఫెసర్ లను కేటాయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ప్రైవేటు ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలలో విద్యార్థులకు నాణ్యత గల విద్య అందించలేని మరియు మెరుగైన వసతులు కల్పించడంలొ విఫలమైన కళాశాలల రిజిస్ట్రేషన్ లను రద్దుచేయాలని, ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని బయటకు వస్తున్న నిరుద్యోగులను ఉద్యోగ భద్రత లేదా జీవనోపాధికి ప్రభుత్వం చొరవ చూపాలని, రాష్ట్రంలో పూర్తి స్థాయిలో బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనను ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని, గత ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యాలయాలలో నాడు- నేడు లో జరిగిన అభివృద్ధిని ఇంకా మెరుగైన సౌకర్యాలతో నూతన ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లాలని, కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు ప్రజలపై వేస్తున్న ఫీజులను ప్రభుత్వం నియంత్రించాలని, ముస్లింల జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముస్లిం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ బాష, ఉపాధ్యక్షుడు అహ్మద్, కార్యదర్శి మహమ్మద్ అస్లం పాల్గొన్నారు.



# బలిదానం - జీవ హింసా?

జంతువులను బలి ఇచ్చి ముస్లిములు జరుపుకునే బక్రీదు పండుగ రోజు జరిగేది జీవ హింస కాదా? జీవ హింస దయ లేని పని అది ఆరాధనలో భాగం ఎలా అవుతుంది? జంతువులను చంపటం జీవహింస అది మహా పాపం! వగైరా నీతిసూక్తులు ప్రత్యేకంగా సోషల్ మీడియాలో బక్రీదు పండుగనాడే కొందరి ద్వారా వల్లించబడుతూ ఉంటాయి. పై అభ్యంతరాలకు సమాధానం ఏమిటో గమనించే ముందు... "బక్రీదు పండుగ" అంటే ఏమిటో సంక్షిప్తంగా గమనించి, దాని తరువాత ఏ జీవినైనా తినటం జీవ హింస అవుతుందా? అన్న అంశాన్ని గమనిద్దాం. నిజానికి 'బక్రీద్' పండుగ అసలు పేరు- 'ఈదుల్ - అద్ హా' అంటే- "త్యాగాల పండుగ అన్నది. దీనికి రెండు నెలల ముందు వచ్చే మరొక పండుగ "రంజాన్" దీని అసలు పేరు "ఈదుల్ ఫిత్ర్" అంటే- "దానాల పండుగ బక్రీద్ పండుగ రోజు ఒక వ్యక్తి పైకి జంతువును బలి ఇస్తున్నట్టు కనపడినప్పటికీ జంతు బలి ఇమ్మని ఆదేశించటంలో అసలు ఉద్దేశం ప్రతీ వ్యక్తి ప్రవృత్తిలో "దానగుణాన్ని" "త్యాగనిరతిని" పెంపొందించటమే. ఒక విశ్వాసి జంతు బలి ఇవ్వటం ద్వారా తన జీవితాన్ని దైవమార్గంలో అంకితం చేస్తున్నాననే త్యాగనిరతిని ప్రకటిస్తాడు. అలాగే దైవ మార్గంలో ఒక గొర్రెనో, మేకనో, ఆవు లేక ఒంటెనో బలిచ్చి ఎవరికి వారు వండుకు తినమని ఇస్లాం ఆదేశించటం లేదు. ముందుగా ఒక విశ్వాసి బలి ఇవ్వగా వచ్చిన మాంసంలో మూడు భాగాలు చెయ్యాలి. ఒక భాగం బీదలకు పంచాలి, తద్వారా ఎందరో ఆకలితో అలమటించే బీదలకు రుచికరమైన ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుంది. మరొక భాగం బంధువులు దగ్గరవారు ఇరుగుపొరుగు వారికి దానం చెయ్యాలి. ఆ తరువాత మాత్రమే మిగిలిన ఒక భాగం స్వయంగా తినాలని ఆదేశించటం జరిగింది. అంటే ఒక విశ్వాసి జంతుబలి (ఖుర్బానీ) ఇచ్చినప్పటికీ ఒకవేళ అతను తన కోసం ఒక భాగం ఉంచుకుని మిగతా రెండు భాగాలూ బీదలకు, బంధువులు, ఇరుగుపొరుగువారికి దానం చెయ్యలేదంటే అసలు జంతుబలి ఇచ్చే ఉద్దేశమే నెరవేరనట్టు అవుతుంది. పైగా అలా చెయ్యటం పాపం అవుతుంది. ఇక్కడ జంతుబలి ఇమ్మనటంలో ఇద్దేశమే త్యాగనిరతి జనింపజేయటం. అసలు 'ఈదుల్ - అద్ హా' అంటేనే- "త్యాగాల పండుగ అని అర్థం.

**అసలు బలి ఇవ్వాల్సినవి ఏమిటి?**

దైవమార్గంలో ఒక వ్యక్తి చేసే ఆరాధన లేక బలిదానమైనా స్వీకరించబడాలంటే.. ముందు అతని సదాచారణ బాగుండాలి. అదే లేనప్పుడు ఎన్ని ఆరాధనలు చేసినా ఎన్ని బలిదానాలిచ్చినా.. మరెన్ని క్రతువులు నిర్వర్తించినా అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే అవుతాయి. ఇక బక్రీద్ రోజున దైవ మార్గంలో ఒక వ్యక్తి జంతు 'బలి దానం' ఇవ్వటం అన్న క్రతువుతో "ఖుర్బానీ (త్యాగం)" అన్న ప్రక్రియ పూర్తి అయిపోదు. నిజానికి ఒక వ్యక్తి చెయ్యవలసిన "ఖుర్బానీలు (త్యాగాలు)" ఏమిటో ఈక్రింది ఖురాన్ వాక్యంలో చదవగలరు.

**"మీరు అమితంగా ప్రేమించే వస్తువులను (దైవ మార్గంలో) ఖర్చుపెట్టనంత వరకూ మీరు సత్కార్య స్థాయికి చేరుకోలేరు" - 3:92**

అమితంగా ప్రేమించే వాటిని త్యాగం చెయ్యటం? అంటే మనిషి... అమితంగా ప్రేమించే ధనాన్ని, వస్తువులను, ఆహార పదార్థాలను త్యాగం చెయ్యటంతో పాటు... ఇతరుల పట్ల ఉండే ఈర్ష్యా-ద్వేషాలను బలి ఇవ్వాలి... బలహీనతలను బలి ఇవ్వాలి... చెడు కోరికలను, చెడు





ఆలోచనలను బలి ఇవ్వాలి.

**జంతు బలి జీవహింస కాదా?**

జంతువును చంపి తింటం జీవహింస! శాఖాహారం మాత్రమే ఆరోగ్యకరం! అంటూ కొందరు చేసే వాదన అత్యంత అజ్ఞానంతో కూడిన అర్థం లేని వాదన. ఎందుకంటే... ఒక జీవిని లేదా ప్రాణిని చంపకుండా ఉండటం అన్నది ప్రస్తుతం మనం నివశిస్తున్న ప్రపంచంలో ఆచరణ సాధ్యం కాదు. మనిషి ఒక ప్రాణిని చంపటం అన్నది అతని చేతుల్లో లేనిది. అతను జీవించి ఉన్నంత కాలం తెలిసీ తెలియక అనేక ప్రాణులను చంపుతూనే ఉంటాడు. పతీరోజూ అనేక ప్రాణులను తింటూ ఉంటాడు కూడా. ఎవరైనా "నేను శుద్ధ శాఖాహారిని" అని అంటే ప్రపంచంలో అంతకు మించిన బూతు పదం మరొకటి ఉండదు. ఎలా అంటే...



మనిషి జీవించటానికి ఆహారం తప్పనిసరి. ఆహారం అన్నది కేవలం రుచి కోసం కడుపు నింపుకోటానికే కాదు. అతని శరీరానికి పోషణ ఇచ్చే ప్రోటీన్స్, కార్బోహైడ్రేడ్స్, ఫ్యాట్స్, సాల్ట్, ఫైబర్, విటమిన్స్, మినరల్స్ అత్యంత అవసరం. వీటిలో మన శరీర నిర్మాణానికి అవసరమయ్యే ప్రోటీన్స్ అత్యంత అవసరం. ఈ ప్రోటీన్స్ శాఖాహారంలో కంటే కూడా నాణ్యత పరంగా బలమైన ప్రోటీన్లు మాంసాహారం ద్వారానే లభిస్తాయి. నిజానికి ఆహారపదార్థం అనే ప్రతీ దానిలోనూ సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తే... అసంఖ్యాకంగా కంటికి కనిపించని "సూక్ష్మ జీవులు"ఉంటాయి. మరోవైపు గొర్రెలు, మేకలు వగైరా వాటిని "మాక్రో ఆర్గానిజమ్స్" అంటారు. అంటే కంటికి కనిపించే "పెద్ద జీవులు" అన్నమాట. మేము శుద్ధ శాఖాహారులము అంటూ కొందరు తినే యోఘర్ట్, పాలు, పెరుగు, పన్నీర్ మొదలైన వాటిలో బాక్టీరియా అన్నది లేకపోతే అసలు వాటి ఉనికే సాధ్యం కాదు. బిలియన్ల కొద్దీ బాక్టీరియా ఉండబట్టే పాలు, పెరుగుగా లేదా పన్నీర్ గా మారుతుంది. అలాగే మనిషి ఎంతగా శాఖారం తిన్నప్పటికీ అతని జీర్ణక్రియ వ్యవస్థలో ముఖ్య పాత్ర పోషించేది "సజీవమైన బాక్టీరియా"! చివరకు ఈ బాక్టీరియా లోపం ఏర్పడితే మనిషి జీర్ణక్రియ పాడైపోయి మనిషి అనారోగ్యం పాలవుతాడు. అప్పుడు అతనికి డాక్టర్స్ ఇచ్చే "ప్రీ ప్రో బయోటిక్స్" కూడా బాక్టీరియాతో తయారైనవే. ఈ ప్రీప్రో బయోటిక్స్ సైతం బిలియన్ల కొద్దీ ఉపయోగకరమైన బాక్టీరియాతో తయారు చెయ్యబడతాయి. దీనిని బట్టి మనిషి ఏదో ఒకరూపంలో జీవులనే తింటున్నాడు. అతని జీర్ణాశయం ఒకరకంగా చెప్పాలంటే అనేక జీవులను చంపే ఒక "స్లాటర్ హౌస్" లాంటిదన్న మాట. మరింత వివరంగా చెప్పాలంటే సృష్టికర్త నిర్మించిన మానవశరీరానికి కావలసిన పోషణ "సజీవమైన ప్రాణుల ద్వారానే సాధ్యం. ప్రాణులను తన శరీరంలోకి తీసుకోకుండా అతను తన ప్రాణాన్ని కాపాడుకోలేడు. వెజిటేరియన్, నాన్ వెజిటేరియన్ అన్నవి సాహిత్యానికి చెందిన పదాలే తప్ప మనిషి బ్రతకాలి అంటే ఒకటి "మైక్రో ఆర్గానిజమ్స్ (సూక్ష జీవులు)" లేదా "మాక్రో ఆర్గానిజమ్స్ (పెద్ద జీవులు)" తన శరీరానికి అందిస్తూనే ఉండాలి. వివరంగా చెప్పాలంటే... శాఖాహారం తినే మనిషి "మైక్రో ఆర్గానిజమ్స్ (సూక్ష జీవులు)" తన ఆహారంగా చేసుకుంటాడు, అలాగే మాంసాహారం తినే వ్యక్తి "మాక్రో ఆర్గానిజమ్స్ (పెద్ద జీవులు)" తన ఆహారంగా చేసుకుంటాడు అంతే తేడా. ఇక్కడ బాక్టీరియా లాంటి సూక్ష జీవులు జంతువుల కోవలోకి రావు, వాటికి నరాల వ్యవస్థ ఉండదు, వాటిని చంపినా నొప్పితెలీదు కాబట్టి వాటిని తినటం జీవ హింస అవ్వదు అంటూ వాదనలు చేసేవారు... అసలు జీవహింస చెయ్యకూడదు అన్నప్పుడు ఇలాంటి విశ్లేషణలు చెయ్యకూడదు. ఒక వ్యక్తికి మత్తు ఇచ్చి చంపినా చట్ట ప్రకారం నేరమే అవుతుంది. "జీవి" అన్నపుడు ఆకారంలో సూక్ష జీవులైనా, పెద్ద జీవులైనా జీవులే అవుతాయి. మొక్కలు కూడా జీవులే! పైగా మొక్కల్లోనూ మాంసాహారాన్ని తినే మొక్కలు కూడా ఉన్నాయని మీలో ఎంతమందికి తెలుసు? అలాంటి మొక్కలనే "కార్నివోరస్ ప్లాంట్స్ అంటారు. ఇవి జీవించటానికి కీటకాలను ఆకర్షించి తింటాయి, వాటి మాంసాన్ని జీర్ణించుకుని, వాటి మాంసం ద్వారా లభించే ప్రోటీన్స్ ద్వారా ఆ మొక్కలు జీవిస్తాయి. పైగా ప్రపంచవ్యాప్తంగా "మాంసాహారాన్ని తినే మొక్కలు 700 జాతులకు పైగా ఉన్నాయి! దీనిని బట్టి ఈ ప్రకృతిలో ఒక జీవి బ్రతకాలి అంటే మరొక జీవిని ఏదో రూపంలో ఆహారంగా తీసుకోవలసిందే. కాబట్టి "నేను జీవులను లేదా మాంసాహారం తినను" అంటే ఏ జీవినీ తినకూడదు! అది జరగాలి అంటే ఈ భూ గ్రహాన్ని విడిచిపెట్టి ఏ జీవీ లేని ఓ కొత్త గ్రహానికి వెళ్లిపోవటం తప్ప మరొక మార్గం లేదు. ఇక ఇస్లాం నిర్దేశిస్తున్న బలి (జిబహ్) విధానంలో జంతు కంఠాన్ని, మెడ నాళమును కత్తిరించటం ద్వారా జంతు శరీరంలో రక్తం పూర్తిగా బయటకు వచ్చేస్తుంది. పైగా ఎప్పుడైతే జంతు మెడ నాళము కత్తిరించబడుతుందో అప్పుడే మెదడుకు రక్తప్రవాహం ఆగిపోయి ఆ జంతువుకు నొప్పి అనేదే తెలియదు. పైగా గుండె పంపింగ్ చెయ్యబడుతూ ఉండటం వల్ల శరీరంలో రక్తం ఎక్కడా ఆగిపోకుండా కంఠం నుండి పూర్తిరక్తం బయటకు తన్నుకొచ్చేస్తుంది. ఆ సమయంలో జంతువు గిజగిజలాడుతూ, కాళ్లూ రెక్కలు ఆడించేది నొప్పివల్ల కాదు రక్తం వేగంగా ప్రవహించే సమయంలో కండరాలు వేగంగా కొట్టుకోవటం జరుగుతుంది. ఇస్లాం అన్ని జంతు మాంసాలనూ అన్నీ తినమనటం లేదు. మనిషి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇస్లాం "హలాల్ (అనుమతించబడ్డవి)" మరియు "హరామ్ (నిషేధించబడ్డవి)" అనే విశ్లేషణ చేస్తుంది. కోరపళ్లు లేకుండా గడ్డి నెమరువేసే చతుష్పాద జంతువుల మాంసాన్ని మాత్రమే "హలాల్"గా నిర్దేశిస్తూ... కోరపళ్లు కలిగి జంతువులను తినే క్రూర జంతువుల మాంసాన్ని "హరామ్"గా నిర్దేశించటం జరిగింది. చివరిగా... మనిషి జీవులను చంపకుండా ఉండటం, జీవులను తినకుండా ఉండటం అన్నది ఈ లోకంలో సాధ్యం కాదు. జీవించటమే ప్రకృతి నిర్దేశించిన పద్ధతి. ప్రాణులను తన శరీరంలోకి తీసుకోకుండా మనిషి ప్రాణంతో ఉండలేడు. ప్రాణులే మనిషి ప్రాణాన్ని నిలిపే ఆహారాలు. కాబట్టి జీవులను చంపితినటం జీవహింస అవుతుంది అని చెప్పటం ఈ భూమిపై అత్యంత అర్థంలేని దృక్పథం అవుతుంది.

**సూర్య వాస్తవం ప్రత్యేక ప్రతినిధి...**

---

# అంతా అయిపోలేదు.. ఇప్పుడే మొదలైంది..

(మొదటి పేజీ తరువాయి)సృష్టించింది. ఇవన్నీ గమనించిన ప్రతిపక్ష వైసీపీ.. పోగొట్టుకున్న చోటే.. తిరిగి పైకి లేచేలా భారీ ప్లాన్ రెడీ చేసుకుంటోంది.

**చెక్కు చెదరని 40 శాతం ఓటు బ్యాంక్:** ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ సీట్ల పరంగా అట్టర్ ఫ్లాప్ అయినా.. ఓట్ల పరంగా.. చతికిలపడలేదు. ఆ పార్టీకి 40 శాతం ఓట్లు వచ్చాయి. 2019లో టీడీపీకి వచ్చిన ఓట్ల కంటే.. ఇప్పుడు వైసీపీకి కొంత ఎక్కువ ఓట్లే వచ్చాయి. ఇదే వైసీపీకి బూస్ట్‌గా ఉంది. జస్ట్ 11 సీట్లకే పరిమితమైన ఆ పార్టీ.. కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేని స్థితిలో ఉండి కూడా.. తిరిగి పైకి లేవాల నే బలమైన ఆశతో ఉంది. మాజీ సీఎం వైఎస్ జగన్ మాటల్ని బట్టీ.. తిరిగి 2029లో అధికారంలోకి వచ్చేలా ప్లాన్‌రెడీ చేసుకున్నట్లు తెలిసింది.

**ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోకనే.. ఓడారా:** లబ్దిదారులకు పథకాల డబ్బులు ఇచ్చేస్తే.. ప్రజలు ఓట్లు వేసేస్తారు అని జగన్ భావించారు. పథకాలన్నీ పక్కాగా అమల య్యాయి కాబట్టి.. ఓట్లు కూడా పక్కాగా పడిపోతాయనీ, అందుకే 175కి 175 వచ్చేస్తాయని అనుకున్నారు. కానీ.. ప్రజలు ఏమనుకుంటున్నారో ఆలోచించలేదు. ప్రజల మనసులో ఏముందో గుర్తించలేదు. ఫీడ్‌బ్యాక్ తీసుకోలేదు. 2014 నుంచి 2019 వరకూ.. టీడీపీ ప్రభుత్వం కూడా ఇలాగే ఫీడ్‌బ్యాక్ తీసుకోకపోవడం వల్లే అట్టర్ ఫ్లాప్ అయ్యింది. అప్పట్లో జగన్.. జనంలో తిరగడం వల్ల.. ప్రజల అభిప్రాయాలు, ఆశలు, ఆలోచనలూ తెలిశాయి. దాంతో.. వైసీపీ ప్రజలు కోరుకున్న పాలన ఇస్తామని చెప్పి, 2019లో భారీ విజయాన్ని దక్కించుకుంది. కానీ అధికారంలోకి వచ్చాక, ఫీడ్‌బ్యాక్ తీసుకోకపోవడంతో.. ఘోర ఓటమి చూసింది.**మళ్లీ ప్రజల్లోకి...** జగన్ ఇప్పుడు మళ్లీ ప్రజల్లోకి వెళ్లాలనే ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు 2 అంశాలు తమకు ప్లస్ అవుతాయని ఆయన భావిస్తున్నారు. లి1. ఎన్నికల్లో 40 శాతం ఓట్లు వచ్చాయి కాబట్టి.. ఆ ఓట్లు వేసిన వారంతా.. తమతోనే ఉంటారని భావిస్తున్నారు. 2. టీడీపీ భారీగా హామీలు ఇచ్చింది కాబట్టి.. వాటిని నిలబెట్టుకోవడం కష్టం కాబట్టి.. ప్రజల్లో వ్యతిరేకత కచ్చితంగా వస్తుందని జగన్ అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది. హామీలన్నీ కచ్చితంగా అమలు చెయ్యకపోతే.. బలంగా పోరాడి, ప్రజల్లో నిలబడి, హామీల అమలులో వైసీపీయే సరైన పార్టీ అని నిరూపించాలని జగన్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. అందుకే కూటమి ఇచ్చిన మేనిఫెస్టోని నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్తూ.. ప్రస్తుత ప్రభుత్వం ఏయే హామీలను నిలబెట్టుకోవట్లేదో బలంగా చెప్పాలని జగన్ నిర్ణయించుకున్నట్లు తెలిసింది.**ఐదేళ్ల తర్వాత ఛాన్స్ వస్తుందని..** తమిళనాడు, రాజస్థాన్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ప్రజలు ఐదేళ్ల కోసారి ప్రభుత్వాన్ని మార్చేస్తున్నారు. ఇటీవల ఏపీలోనూ ఇదే చరిత్ర కనిపిస్తోంది. అందువల్ల ఐదేళ్ల తర్వాత మళ్లీ తమకు ఛాన్స్ వస్తుందనీ, అందుకు తగిన విధంగా గ్రౌండ్ వర్క్ ప్రిపేర్ చేసుకొని.. ప్రజల్లోనే నిరంతరం ఉండేలా జగన్ రెడీ అవుతున్నారని తెలుస్తోంది.

# వైసీపీ అరాచకాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు



**ప్రొద్దుటూరు, (సూర్యవాస్తవం):** వైసీపీ అరాచకాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు తెలిపారు. ఆదివారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని పిఎన్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి, వారి ఎమ్మెల్యే లు ఐదు సంవత్సరాలు చేసిన అరాచకా లకు ప్రజ లు బుద్ధి చెప్పారన్నారు. ఓటమి పాలయ్యాక ఈవీఎంలు ట్యాంపరింగ్ అని మాట్లాడడం సిగ్గు చేటన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ గౌరవప్రదంగా మాట్లాడే విధానం నేర్చుకోవాలని సూచించారు. ఇప్పుడు జరగబోయే పరిపాలనలో ఏవిధంగా క్రికెట్ బుకీల పరిస్థితి ఉంటుందో చేసి చూపిస్తా మని, ఎంత మాత్రం కాపాడుతారో చూడాల్సి వుందన్నారు. అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి ప్రతిరోజు 5000 మందికి తాను భోజనం పెట్టానని, మాజీ ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి కూడా రాజన్న క్యాంటీన్ ద్వారా రోజుకు 2000 మందికి అన్నదానం కొనసాగిస్తానని చెప్పి ప్రజల ఓట్లు దండుకో వడానికి డ్రామాలాడారని, తమ ప్రభుత్వం తరపున అన్నా క్యాంటీన్ త్వరలోనే మొదలు పెడతామని, రెండు మూడు రోజుల్లో ప్రజలకు గతంలో మున్సిపాలిటీ స్థలంలో వున్న రాజన్న భోజనం మొదలు పెట్టాలని, లేని పక్షంలో అక్కడే తాము అన్నా కాంటీన్ ఏర్పాటు చేసి ప్రజలకు భోజన మందిస్తామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వానికి సపోర్ట్ చేసిన పోలీసు అధికారులను, రెవెన్యూ అధికారులను వదిలిపెట్టమ న్నారు. శివపార్వతుల సాక్షిగా రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి రాజన్న క్యాంటీన్ మొదలు పెట్టాలని కోరారు. ప్రజలు టిడిపి, బిజెపి, జనసేన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞత లని, తన తమ్ముడు రమేష్ నాయుడుని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు సహకరించిన మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి వి.ఎస్. ముక్తియార్ మాట్లాడుతూ సీఎం చంద్ర బాబు నాయుడు చెప్పిన అన్ని హామీలు నెరవేరుస్తారు అన్న నమ్మకం ప్రజలకు, తమకు ఉందన్నారు. రాచమల్లు ప్రసాద్ రెడ్డి అబద్ధపు వాగ్దానాలు పది సంవత్సరాలు ప్రజల చూశారని , దేవుని సాక్షిగా, తల్లిదండ్రుల సాక్షిగా అంటూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎన్నో ప్రమాణాలు చేశారని, ప్రొద్దుటూరులో టిడిపి గెలిస్తే శాశ్వతంగా రాజకీయాల నుంచి వైదొలుగు తానని అన్నారని, ఎప్పుడు రాజకీయ సన్యాసం చేస్తావో చెప్పాలని కోరారు. దేవాలయాలకు, మసీదులకు, కళ్యాణమండపాలకు చందాలి స్తానని చెప్పి పనులు మొదలు పెట్టించారని, అవి ప్పుడు పూర్తి చేస్తావో చెప్పాలని, చేయలేని పక్షంలో తామే ప్రభుత్వ నిధులతో పూర్తి చేయిస్తామని వివరించారు. టిడిపి నాయకులు కామిశెట్టి బాబు మాట్లాడుతూ ప్రజలు జగన్ పాలనతో విసిగి కూటమికి అధికారాన్ని కట్టబెట్టారన్నారు.జగన్ పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం అయిపోయాయని, ప్రజలు జగన్ మాకొద్దు చంద్రబాబు ముద్దు అని తీర్మానించారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్లు లేక తప్పని తిప్పలు..!

– ఇబ్బందులు పడుతున్న మహిళలు



మరుగుదొడ్డి ఫైల్ ఫోటో

**దువ్వూరు,సూర్య వాస్తవం :** మండల కేంద్రమైన దువ్వూరులో మరుగుదొడ్లు లేక ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. ఇది పేరుకే దువ్వూరు మండలం అని స్వచ్ఛభారత్ అంటే ఇదేనేమో అని ప్రజలు అంటున్నారు. మండల కేంద్ర మైన దువ్వూరులో మరుగుదొడ్లు లేక ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. నిత్యం స్థానిక వాసులే కాకుండా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆఫీసు పనుల మీద ప్రయాణాల నిమిత్తం పనులపై వస్తుంటారు.మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. పురుషులైతే మూత్రంకు వెళ్లాలంటే ఏదో ఒక చోట చాటుచేసుకుని మూత్రం వదులుతున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. మరి మహిళల పరిస్థితి వర్ణనా తీతం. ఇప్పటికైనా మండల అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి దువ్వూరులో మరుగుదొడ్లు నిర్మించి మండల ప్రజల కష్టాలను తీర్చాలని కోరుతున్నారు.మండల కేంద్రమైన దువ్వూరులో మరుగుదొడ్లు లేక ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో రమణారెడ్డి మృతి



**పామిడి సూర్య వాస్తవం :** పామిడి పట్టణంలో ఉన్నటువంటి చాకలి వీధికి చెందిన రమణారెడ్డి అమ్మవారి ముక్కు తీర్చుకోవడానికి ఆదివారం కుటుంబ సమేతంగా బాట సుంకలమ్మ దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో హైదరాబాదుకు చెందిన కారు ఢీకొనడంతో రమణారెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు విషయం తెలుసుకున్న పామిడి పట్టణవాసులు మృతదేహానికి పూలమాలలు వేసి ప్రకటించారు రమణారెడ్డి తో పాటు మరో ఇద్దరు పరిస్థితి కూడా చాలా విషమంగా ఉందని వారు వైద్యులు తెలియజేశారు

# తొలి హీరో నాన్న

నాన్న మనసు వెన్న – అమృతం కన్నఎంతో మిన్న – ఫాదర్స్ డే సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు



**పులివెందుల అర్జున్ సూర్య వాస్తవం :** నిజజీవితంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం బిడ్డల ఉజ్వల భవిష్యత్తు వారి పెంపకం పైనే ఆధారపడి ఉంది. బిడ్డల ఎదుగుదల విషయంలో ఇద్దరు సమాన భారంగా మోస్తారు. కష్టాలు కన్నీళ్లు ఎదురైనప్పుడు కన్నీళ్లు కనురెప్ప దాటకుండా చూసుకోవడంలో తండ్రి ప్రత్యేకత చాటుకుంటారు. తండ్రి నడవడికపై కవులు కళాకారులు సాహితీ వేత్తలు పాటలు కూడా రాశారు.తండ్రి ప్రేమ అంకిత భావాన్ని గౌరవించే ఒక ప్రత్యేక సందర్భం. పిల్లల పెంపకంలో వారి అభివృద్ధిలో తల్లిదండ్రుల నిజజీవితంలో ఎంత విలువ ఉందో తండ్రికి కూడా అదే విలువ ఉంది. కుటుంబానికి యజమానిగా వ్యవహరిస్తూ తండ్రి బాధ్యతలను తన భుజాన వేసుకొని మోస్తాడు. కుటుంబానికి రక్షణ కల్పిస్తూ ధైర్యంగా నిలుస్తాడు. పిల్లల ఎదుగుదలను పెంపొందించడంతోపాటు అవసరమైనప్పుడు వారికి మద్దతును మార్గదర్శకత్వాన్ని అందిస్తాడు కుటుంబానికి మూల స్తంభంగా పిలుస్తాడు తన ప్రియమైన వారికోసం నిబద్ధతను కలిగి ఉంటాడు. అందుకే తండ్రి పాత్ర ఎంతో కఠినమైనది గొప్పది కూడా. అందుకే ప్రతి ఏటా జూన్ లో పితృ దినోత్సవ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఏటా జూన్ నెలలో పితృ దినోత్సవం జరుపు కుంటారు. తల్లుల గౌరవార్థం మాతృ వందన దినోత్సవం జరుపుకున్నట్లుగా. అందుకు బాధ్యతకు మారుపేరుగా నిలిచే నాన్నలకు కూడా ఒకరోజు కేటాయించాలని అమెరికాకు చెందిన స్మార్ట్ డాట్ మహిళా ప్రచారం ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఆమె ఆలోచనలకు ప్రతిరూపంగా1910లో మొదటిసారి ఫాదర్స్ డే వేడుకలు జరుపుకున్నారు. ఆ తరువాత పితృ వందన దినోత్సవానికి ఆదరణ పెరుగుతూ వచ్చింది. ప్రపంచ దేశవ్యాప్తంగా 1972 నుంచి పితృ వందన దినోత్సవం జరుపుకుంటున్నారు. తల్లితోపాటు తండ్రిని కూడా గౌరవించాల్సిన బాధ్యత బిడ్డలపై ఉంది. ప్రతి కొడుకు కూతురుకు తొలి హీరో నాన్నే. మొదటి అడుగు నేర్పింది ఆయనే తన పిల్లలు సంతోషం కోసం ఇష్టాలను త్యాగం చేసి నా గొప్ప వ్యక్తి నాన్న, అమ్మ ప్రేమలో ఆప్యాయత కనిపిస్తే నాన్న ప్రేమలో బాధ్యత ఉంటుంది ఉన్నంత ప్రేమను మనసులో దాచుకొని పిల్లల భవిష్యత్తు కోసం తన జీవితాన్ని ఖర్చు చేస్తాడు కష్టాల్లో వెన్నుండే ఉంటాడు ఆయన చేసిన త్యాగాలకు సేవలకు గుర్తింపు ఈ ఫాదర్స్ డే,అమ్మానాన్నలను పూజిద్దాం సమాజంలో వారికి ప్రత్యేక గౌరవం అందజేద్దాం.

# తిరుమల పాదయాత్ర చేస్తున్న వారికి సంఘీభావం తెలిపిన టిడిపి నేత ఏపీ రవీంద్ర



**మైదుకూరు సూర్య న్యూస్ :** మైదుకూరు ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్ విజయం సాధించడంతో మైదుకూరు ప్రాంత తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు 150 మంది తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనానికి టిడిపి మైదుకూరు మండల అధ్యక్షుడు భీమయ్య కిషోర్, ఓబయ్య, మల్లికార్జున్, పోలిరెడ్డి ల ఆధ్వర్యంలో కాలినడకన పాదయాత్ర చేపట్టడం జరిగింది. వారి పాదయాత్ర ఒంటిమిట్టకు చేరుకోవడంతో టిడిపి యువనేత ఏపీ రవీంద్ర కాలినడకన పాదయాత్ర చేస్తున్న వారికి సంఘీభావం తెలిపారు. పాదయాత్ర సుఖవంతంగాజరిగివెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈసంఘీభావం తెలిపిన వారిలో అబిద్ ,బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అనంత మేయర్ మహమ్మద్ వసీంకు అరుదైన అవకాశం

ఈ నెల 21న రష్యాలో జరిగే బ్రిక్స్ దేశాల మేయర్ల సదస్సుకు ఆహ్వానం



**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం సలీంకు అరుదైన అవకాశం లభించింది. ఈ నెల 21న రష్యాలోని జరిగే వివిధ దేశాలకు సంబంధించిన మేయర్ల సదస్సుకు ఆయనకు ఆహ్వానం అందింది. బ్రిక్స్ దేశాల అసోసియేషన్ ఆధ్వర్యంలోజరిగేసదస్సుకు కజాన్ మేయర్ నుంచి అనంతపురం మేయర్‌కు పిలుపు వచ్చింది. ఈ సమావేశానికి వివిధ దేశాలకు చెందిన సుమారు 50 మందికి పైగా మేయర్లు హాజరుకా నున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కేవలం అనంతపురం నగర మేయర్ వసీంకు మాత్రమే ఈ సదస్సులో పాల్గొనడానికి అవకాశం దక్కింది. రాను పోను ప్రయాణంతో పాటు అక్కడ బస చేయడానికి ఇతర అన్ని సౌకర్యాలను రష్యా ప్రభుత్వమే భరించనుంది.

**అనంత మేయర్‌కు మాత్రమే ఆ అవకాశం ఎందుకంటే..** అనంతపురానికి రష్యాతో ఉన్న చారిత్రాత్మక అనుబంధం వల్లే అనంతపురం మేయర్‌వసీంనుఎంపిక చేశారు. 16వ శతాబ్దంలో ప్రథమ రష్యన్ యాత్రికుడు అఫానసీ నికితిన్ విజయనగర సామ్రాజ్యంలో భాగమైన అనంతపురాన్ని సందర్శించారు. ఈ సందర్శనకు సంబంధించిన అంశాలు ఇటీవల కజాన్ లో జరిగిన అసోసియేషన్ వ్యవస్థాపక సమావేశంలో అనంతపురం ప్రాధాన్యతను గుర్తు చేశారు. అందుకే భారతదేశ నుంచి పింక్ సిటీగా గుర్తింపు పొందిన జైపూర్, క్యాలికట్, త్రిశూర్, నాగర్ కోయిల్‌తో పాటు అనంతపురం నగరాన్ని ప్రతి పదికన తీసుకొని నగర ప్రథమ పౌరుడు అయిన మేయర్ కు ఆహ్వానం పంపారు. ఎప్పుడో 16వ శతాబ్దంలో అనంతపురాన్ని సందర్శించిన రష్యన్ యాత్రికుని రచనలను పరిగణలోకి తీసుకొని అనంతపురం నగరంఎంపికచేయడంవిశేషం.ఇలాంటి అవకాశాలతోచిరకాలసంబంధాలు, సంస్కృతి సాంప్రదాయాల మరింత బలపడనున్నాయి. రష్యాలో జరిగే సమావేశానికి అనంతపురం నుంచి మేయర్ వెళుతుండడంతో అంతర్జాతీయ స్థాయిలో అనంతపురానికి మరింత గుర్తింపు లభించినట్లు అయింది. రష్యన్ ప్రభుత్వము అనంతపురం నగరాన్ని గుర్తించిందంటే అనంతపురం ప్రజలు గర్వంగా ఫీలవుతున్నట్లు మేయర్ వసీం తెలిపారు.

# ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తూ బ్రహ్మంగారిమఠంకు పాదయాత్ర



**మైదుకూరు సూర్యవాస్తవం :** పుట్టా సుధాకర్ యాదవ్ మైదుకూరు ఎమ్మెల్యేగా , పుట్టా మహేష్ కుమార్ ఏలూరు ఎంపి గా విజయం సాధించిన సందర్భంగా నంద్యాల రోడ్డు పెద్దమ్మ తల్లి వద్ద నుండి బ్రహ్మంగారి మఠం కు పాదయాత్ర ప్రారంభించిన మైదుకూరు మున్సిపాలిటీ నాయకులు చెన్నయ్య, రామిశెట్టి వెంకట రమణ మరియు కుటుంబ సభ్యులు.ఈ కార్యక్రమానికి హాజరై సంఘీభావం తెలిపిన పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, నాయకులు మేకల సుబ్బరాయుడు, బెల్లం బుజ్జి, బండి తిరుమలేశ్ టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.


పులివెందుల, వైజాగ్, అనంతపురం, హిందూపురం పట్టణాల్లో నిర్మిస్తున్న ఏపి హౌసింగ్ గృహాలకు,
మా బ్రిక్స్ సరఫరా చేశాము. మరియు పులివెందుల మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి మా బ్రిక్స్(ఆర్‌బిఐ) ను
సరఫరా చేశాము. గన్నవరం, రేణిగుంట ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, మరియు
కడప ఎయిర్‌పోర్టు పార్కింగ్ టైల్స్‌కు సరఫరా చేశామని తెలుపుటకు సంతోషిస్తున్నాము. కాంక్రీట్ బ్రిక్స్,
53 గ్రేడ్ ఓపిసి సిమెంట్‌తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
అధునాత సాంకేతిక పరిజ్ఞాంతో కూడిన మిషనరీతో మా వద్ద రోజుకు 50 వేల నుండి లక్ష బ్రిక్స్
పటిష్టమైన (3x4x9)-(6x8x12)-(6x8x16) (4x8x12)-(4x8x16) ఇంటర్ లాకింగ్ బ్రిక్స్, పార్కింగ్ టైల్స్,
పెవర్ బ్లాక్స్, కాంపౌండ్ వాల్ ప్లేట్స్, పోల్స్ తయారు చేసి మీరు కోరిన ప్రదేశానికి సప్లై చేయబడును.
Interlocking Pavers
ట్రాన్స్‌పోర్టు, లోడింగ్ అన్ లోడింగ్ సౌకర్యం కలదు. ఇంకా నిర్మాణ పనులకు కావలసిన మెటీరియల్
సెంటరింగ్, బార్బెండింగ్, స్టీల్ వర్క్ మరియు మ్యాన్ పవర్ సప్లై సౌకర్యము కలదు.
బ్రిక్స్ కావాల్సిన వారు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించండి.
సెల్ : 7672042522, 8500425222,
8500425111 .
RBI
BRICKS
RELIABLE BRICK INDUSTRIES
ఇట్లు మీ....
మొగల్ ఇర్షాద్ బేగ్
కదిరి
సెల్ : 76720 42522, 85004 25222,
85004 25111

# విందుకు హాజరైన టిడిపి నాయకులు



**ఖాజీపేట సూర్య వాస్తవం :** కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలంలో పుల్లూరు పంచాయతీ పరిధిలో ఆదివారం రోజున పుల్లూరు హరిజనవాడలో టిడిపి నాయకులు ఆధ్వర్యంలో విందు ఏర్పాటు చేశారు అనంతరం ఈ విందు కార్యక్రమానికి ఖాజీపేట మండలం టిడిపి నాయకులు ఇరగంరెడ్డి.ప్రసాద్ రెడ్డి కోట.శివారెడ్డి మిట్ట.హరిభాస్కర్ రెడ్డి ఇరగం.రెడ్డి ఈశ్వర్ రెడ్డి కోట.శ్రీనివాసులు రెడ్డి మిట్ట.ఆదికేశవరెడ్డి సమీ లు విందు కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం టిడిపి నాయకులు కమ్మ.నరసింహులు మీసాల. విజయ్ మోహన్ మీసాల.నాగమునెయ్య (విలేఖరి) జంబారపు. నాగేంద్ర మీసాల.బాబు లు మాట్లాడుతూ పుట్ట.సుధాకర్ యాదవ్ మైదుకూరు ఎమ్మెల్యేగా పుట్టా.మహేష్ కుమార్ఏలూరు ఎంపీగా విజయం సాధించిన శుభ సందర్భంగా కేకు కటింగ్ ఈ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మీసాల.మహేష్ ఎద్దు.మునెయ్య వీరశెట్టి.చిన్న వెంకట సుబ్బయ్య మీసాల.దేవా శీలం.వినోద్ బత్తల.నవీన్ శీలం.రమేష్ చాపాటి.ఆనంద్ శీలం. రవి సీలి.చెన్నయ్య మీసాల.రవి ఎద్దు. నాగేంద్ర ఎద్దు.బాలగురయ్య చాపాటి.దత్తు నాని పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# విద్య ద్వారానే సమాజం లో మార్పు తీసుకొస్తాం

### కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జి నాగేశ్వరరావు

**పోరుమామిళ్ల సూర్య వాస్తవం :** నేటి సమాజంలో ప్రజా జీవనంలో సమాజ రూపురేఖలు మారాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని కార్డ్ సంస్థ పల్నాడు డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారావు ,ప్రకాశం జిల్లా కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఎం నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం పోరుమామిళ్ల పట్టణంలోని విజయం కోచింగ్ సెంటర్ మీటింగ్ హాల్ నందు జరిగిన సమావేశంలో బాలబాట డెవలప్మెంట్ ఆర్గనైజర్లు పాల్గొన్న ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన నాగేశ్వరరావు మాట్లాడుతూ నాలుగు ఐదు తరగతులు చదువుతున్న4బి5 తరగతుల పిల్లలను గ్రూపులుగా చేసి గ్రూపుల ద్వారా వారిని చైతన్య పరిచి విద్య ద్వారా అభివృద్ధి చెందేందుకు ప్రత్యేక ప్రణాళికతో చేపట్టిన కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు. కడప జిల్లాలో బాలబాట ద్వారా గతంలో చేపట్టిన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఈ ప్రాంత ప్రజలు కార్డ్స్ సమస్త వ్యవస్థాపకులు కీర్తిశేషులు డాక్టర్ రంజాన్ బాబు రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలైన విద్యార్థుల కోసం ఎంతో కృషి చేశారని ఆయన లేని లోటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే దళితులకు ఎంతో వెనుకబాటుకు గురైందని పలువురు పేర్కొన్నారు ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా దళితుల కోసం అహర్నిశలు కష్టపడిన మహోన్నత వ్యక్తి రంజన్ బాబు సేవలు మళ్లీ మా ప్రాంతంలో కొనసాగించాలని కోరారు ఈ సందర్భంగా రంజాన్ బాబు గారి ఆత్మకు శాంతి చేకూరాలని 10 నిమిషాల పాటు మౌనవ్రతం చేపట్టారు ఈ కార్యక్రమంలో బాలబాట కోఆర్డినేటర్లు గుడిమ గురయ్యా కలసపాడు పోరుమామిళ్ల మండలాల బాలబాట డెవలప్మెంట్ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.




# 10 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

### రూ.1 లక్ష 20 వేల 550 స్వాధీనం

### సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న



**సిద్దవటం సూర్యవాస్తవం :** సిద్దవటం మండలంలోని భాకరాపేట సమీ పంలోని రైల్వే గేటు వెనుక పొలాల్లో ఆదివారం పేకాట ఆడుతున్న 10 మంది రాయుళ్లు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 1 లక్ష 20 వేల 550 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పెద్ద ఓబన్న తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ రైల్వే గేటు వెనుక పేకాట ఆడుతున్నారన్న సమాచారం తెలియడంతో సిబ్బందితోకలిసివెళ్లిపేకాటస్థావరంపైదాడులు చేశామ న్నారు. దాడుల్లోప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కమలాపురం ప్రాంతాలకు చెందినవారిని అరెస్ట్ చేసామన్నారు.ఈదాడుల్లోఏఎస్ఐశ్రీనివాసులు, కానిస్టే బుళ్లురామ కుమార్, రాఘవేంద్ర, రవికుమార్, నాగరాజు లు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో గేదె మృతి, ఆవేదనకు గురైన గేదె యజమాని

**రైల్వే కోడూరు/ఓబులవారిపల్లె (సూర్యవాస్తవం):** నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండలం ముదినేపల్లి గ్రామానికి సమీపంలో ఉన్న పొలాల్లోకి మేపడానికి గేదెలను తీసుకువెళ్ళాడు.అక్కడ సమీపాన ఉన్న విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే గేదె ప్రాణాలు కోల్పోయింది.కటికం వారి పల్లికి గ్రామానికి చెందిన అరిగెల వెంకటయ్య ప్రక్కనే ఉన్న పొలాల్లో కి తీసుకు వెళ్లగా, అక్కడ గాలేరు,నగరి మట్టి కట్టపై ఉన్న కరెంట్ తీగలు తగలడంతో కరెంట్ షాక్ గురై ఒక గేదె అక్కడికక్కడే ప్రాణాలును విడిచింది.గేదె యజమాని ఆవేదనకు గురయ్యారు.

# రసవత్తరంగా బండలాగుడు పోటీలు



**సిద్ధవటం సూర్య వాస్తవం :**
సిద్ధవటం మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ ఎస్.కే.ఆర్ నగర్ ఎస్సీకాలనీలో వెలసిన శ్రీ అంకాలమ్మ తిరుణాల సందర్భంగా ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈపోటీలను సీనియర్ వైఎస్ఆర్సీపీ నాయకుడు ఉపాసి వెంకటరమణారెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డిలు ప్రారంభించారు. ఈ పోటీల్లో ఆరు జతల ఎడ్లు పాల్గొన్నాయి. మెదటి బహుమతి దాత మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు మేడా మదుసూదన్ రెడ్డిలు రూ. 70 వేలను. నంద్యాల జిల్లాకు చెందిన కె. రాంభూపాల్ రెడ్డి ఎడ్లు గెలుచుకున్నాయి. రెండవ బహుమతి దాత మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, మాధవరం-1 మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి రూ.50వేలను. అనంతపురం జిల్లా, గార్లదిన్నె గ్రామానికి చెందిన కె. రమేష్ ఎడ్లు గెలుచుకున్నాయి. మూడవ బహుమతి దాత వైఎస్ ఆర్సీపీసీనియర్నాయకుడు ఉపాసి వెంకట రమణారెడ్డి, సిద్ధవటం జెడ్పీటీసీ సభ్యుడు ఉపాసి శ్రీకాంత్ రెడ్డిలు రూ. 30 వేలును, వైఎస్ఆర్ జిల్లా వల్లూరు మండలం, బాలిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన ఇందిరెడ్డి రమణారెడ్డి ఎడ్లు గెలుచుకున్నాయి. నాల్గవ బహుమతి దాతలు స్థానిక ఎస్కేఆర్ నగర్ వాసులురూ.10,000ను అనంతపురం జిల్లాకు చెందిన తిరుపాల్ రెడ్డి ఎడ్లు గెలుచుకున్నాయి. ఈ బహుమతులను ఆలయం వద్ద పెద్దల సమక్షంలో ఎడ్ల యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాధవరం-2 ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మిరెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, జ్యోతి వెంకటసుబ్బారెడ్డి, అరవ నారాయణరెడ్డి, వెంకట్, గంగన్న, బండి నాగమునిరెడ్డి. మాజీ సర్పంచ్ గాలి ఓబులయ్య. ఆలయ కమిటీ సభ్యులు. స్థానిక గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.